

78 మీటర్ల జెండాతో విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 78 మీటర్ల త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్కూలు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, హైస్కూల్ ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచి నాగ ముత్యమాంబ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు బ్రిటిష్ వారితో పోరాడి తెచ్చిన స్వాతంత్ర దినోత్సవాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ ఛైర్మన్ ఎర్రం శెట్టి బాబులు, స్కూల్ హెడ్ మాస్టర్ కూలపర్తి శ్రీనివాస్, స్కూల్ ఛైర్మన్ రాధాకృష్ణ, రఘురాం పాల్గొన్నారు.

కార్పొరేషన్లు కాసులిచ్చేనా..!

- ఎస్సి, బిసి, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణాలపై మళ్లీ చర్చ
- కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వం
- బ్యాంకు రుణాల నిలిపివేతతో సామాన్యుల ఉపాధికి గండి
- రుణాలందిస్తే ఉపాధికి మరింత ఊతం
- ప్రభుత్వ నిర్ణయం కోసం జనాల ఎదురుచూపు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎస్సి, ఎస్టి, బిసి, కాపు, మైనార్టీలకు అండగా నిలిచే కార్పొరేషన్ల నుంచి బ్యాంకు రుణాల మంజూరుపై జనాల్లో తీవ్రమైన చర్చ సాగుతోంది. గత ప్రభుత్వం కార్పొరేషన్ల నుంచి మంజూరు చేసే బ్యాంకు రుణాలను నిలిపివేయడంతో సామాన్య ప్రజానీకం ఉపాధి అవకాశాలకు గండిపడింది. అప్పట్లో కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడంపై వైసిపి ప్రభుత్వంపై టిడిపి తీవ్ర విమర్శలు గుప్పించింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం వస్తుందని అంతా ఆశలు పెట్టుకున్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుపై ప్రభుత్వ నిర్ణయం కోసం అంతా వేచిచూస్తున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 39 లక్షల వరకూ జనాభా ఉన్నారు. వీరిలో ఎస్సి జనాభా 20 శాతం వరకూ ఉండగా, ఎస్టి జనాభా 5.93 శాతం వరకూ ఉంది. బిసిలు, మైనార్టీలు పెద్దసంఖ్యలో ఉన్నారు. జిల్లాలో 80 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువనే ఉన్నారు. గత ప్రభుత్వాలు వెనుకబడిన తరగతులకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేవి. కార్పొరేషన్ ద్వారా వచ్చే బ్యాంకు రుణాలతో ఎంతోమంది నిత్యావసర దుకాణాలు వంటి చిరువ్యాపారాలతోపాటు పాడిపశువులు, వ్యవసాయ యంత్రాలు, ప్రయాణ వాహనాలు వంటివి కొనుగోలు చేసుకుని ఉపాధి పొందేవారు. సబ్సిడీ పోను మిగిలిన సొమ్ముకు ప్రతినెలా వాయిదాలు చెల్లించి ఉపాధి ఏర్పర్చుకునే పరిస్థితి ఉండేది. 2014-19 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల కింద పెద్దఎత్తున రుణాలు మంజూరు చేసింది. యూనిట్‌కు రూ.రెండు లక్షల నుంచి రూ.లక్ష వరకూ రుణం ఇచ్చారు. ఎస్సి సామాజిక తరగతి లబ్ధిదారులకు రూ.20 లక్షల రుణంతో కార్లు సైతం ఇచ్చారు. వీటితో ఎన్నో ఎస్సి కుటుంబాలు ఉపాధి ఏర్పర్చుకున్నాయి. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఆయా తరగతుల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఈ కారణంగానే గడిచిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు భారీ మెజార్టీ లభించింది. వైసిపి ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లను 120 వరకూ పెంచారు. సామాజిక తరగతులవారీగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటికి ఛైర్మన్లను, డైరెక్టర్లను సైతం ఏర్పాటు చేసింది. కార్పొరేషన్లకు సంబంధించి కార్యాలయాల ఏర్పాటుగాని, వాటి ద్వారా రుణాలు మంజూరుగాని చేపట్టలేదు. ప్రభుత్వం మారడంతో కార్పొరేషన్ల నుంచి రుణాలు మంజూరు చేయాలని అంతా కోరుతున్నారు.

రుణాలు పెంచి మంజూరు చేస్తేనే మేలు

బ్యాంకు రుణాలు రూ.ఐదు లక్షల వరకూ పెంచి కార్పొరేషన్ల ద్వారా అందించాలని ఆయా సామాజిక తరగతులు కోరుతున్నాయి. గతంలో రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షలు ఇచ్చేవారని, ధరలు పెరిగిన నేపథ్యంలో ఆ సొమ్ము ఏమాత్రం సరిపోదని చెబుతున్నారు. బ్యాంకు రుణాల మంజూరులోనూ నిబంధనలను సరళతరం చేయాలని కోరుతున్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, కాపు, మైనార్టీ తరగతులతోపాటు వెనుకబడిన ఇతర సామాజిక తరగతులకు కార్పొరేషన్ రుణాలు అందిస్తే ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి కుటుంబం ఆర్థికంగా పైకి ఎదిగే విధంగా చర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబు చెబుతున్నారు. కార్పొరేషన్ రుణాల మంజూరు అందుకు దోహద పడుతుందనే అభిప్రాయం నెలకొంది.

సాంఘిక అణచివేత, అసమానతలపై ఉద్యమించాలి



ఎంఎల్సి లక్ష్మణరావు రచించిన స్టడీ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

- శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు
- మతం కంటే మానవత్వం గొప్పది: ఎంఎల్సి లక్ష్మణరావు
- ముగిసిన కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - భీమవరం

సాంఘిక అణచివేత, అసమానతలపై మరింత ఉద్యమించాలని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పిలుపునిచ్చారు. భీమవరం అంబేద్కర్ భవనంలో మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభలో ముఖ్యఅతిథి శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లవుతున్నా నేటికీ దళితుల బతుకులు మారకపోవడం బాధాకరమన్నారు. దేశంలో నేటికీ పేదరికం, ఆకలి చావులు పెరుగుతున్నాయంటే సభ్యసమాజం సిగ్గుపడాలన్నారు. అంటరానితనం భౌతికంగా తగ్గినా, మానసికంగా కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ కీలకమైన విద్య, వైద్య రంగాల్లో కూడా కుల వివక్ష కొనసాగడం అన్యాయమన్నారు. సమాజంలో అసమానతలపై కెవిపిఎస్ కృషి ఎనలేనిదని కొనియాడారు. కులనిర్మూలనకు ధైర్యంతో, చైతన్యంతో కృషి చేసే కెవిపిఎస్ కార్యకర్తలను అభినందించాలన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే వారు ఎవరైనా ఈ కెవిపిఎస్‌లో ఉండొచ్చని సంఘం నిబంధన అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో సమాజంలో వచ్చే అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా ప్రజా సమానత్వం కోసం కృషి చేయాలని సూచించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు వంటి వ్యక్తులు అసెంబ్లీలో లేకుంటే ప్రజా సమస్యలు వెలుగులోకి రావన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పట్టుబట్టి మాట్లాడి, పోరాడేవారు పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అని కొనియాడారు. ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో వేళ్లూనుకుపోయిన కులవ్యవస్థను పెకిలించాలని పిలుపునిచ్చారు. దేశంలో మతం కంటే మానవత్వం గొప్పదన్నారు. దేశ అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యంగా ఒకే వేదికపైకి రావాలని కోరారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని దేశానికి ప్రమాదమన్నారు. అనంతరం సివిల్స్‌లో ఆలిండియా 833వ ర్యాంకు సాధించిన కొయ్యే మోషేన్‌రాజు కుమారుడు కొయ్యే చిట్టిరాజును ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దడాల సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం, రాష్ట్ర ప్రిన్సిపల్ వర్గం సత్యరంజి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కొయ్యే చిట్టిరాజు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలపై, అణచివేతకు గురయ్యే అణగారిన వర్గాల అభివృద్ధికి, దళితుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ర్యాంకు సాధించడం భీమవరంవాసిగా గర్వకారణమన్నారు. అనంతరం ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు రచించిన డిఎస్‌సి, టెట్, ఐఎఎస్ ప్రిపేర్ కావడం ఎలా అనే స్టడీ మెటీరియల్‌ను శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ఆవిష్కరించారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్.డి.ఆనందబాబు ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా రాష్ట్ర ఆఫీస్ బేరర్లు బి.రఘురాం, టి.చిరంజీవి, జి.నటరాజు, బాగం లక్ష్మీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు, జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు

కార్మిక నేత తిమోతి కన్నుమూత

- స్వగ్రామం వేంద్రలో అంత్యక్రియలు
- నివాళులర్పించిన సిపిఎం, సిఐటియు నాయకులు
- మంచి మనిషిని కోల్పోవడం బాధాకరం : సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం



తిమోతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - పాలకోడేరు

వేంద్ర గ్రామానికి చెందిన కార్మికనేత, పాస్టర్ వరిగేటి తిమోతి (70) మృతి చెందారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన రాజమండ్రిలోని ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. అక్కడ నుంచి స్వగ్రామమైన వేంద్రకు తిమోతి మృతదేహాన్ని తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఎంతోమందికి ఉపాధి కల్పించిన వేంద్ర డెల్టా పేపర్ మిల్లులో తిమోతి కార్మికుడిగా పని చేశారు. పేపర్ మిల్లులో 1988లో ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆవిర్భావం నుంచి 2015 వరకూ కార్మిక నేతగా తిమోతి అనేక సేవలందించారు. సుమారు 25 ఏళ్ల పాటు సిఐటియు ఉపాధ్యక్షులుగా పనిచేశారు. నిరంతరం కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. తోటి కార్మికుల పట్ల గౌరవంగా మెసలుకుంటూ కార్మిక నేతగా సమస్యల పరిష్కారం పట్ల తనదైన శైలిలో ముందుకు సాగుతూ సమస్యను చాకచక్యంగా పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. కార్మికులకు అండగా నిలబడడమే కాకుండా యూనియన్ పిలుపును అందింపుచ్చుకుని కార్యక్రమాలు నిర్వహించడంలో చురుకైన పాత్ర పోషించారు.

ట్రాన్స్లేటర్‌గా ప్రారంభమై పాస్టర్‌గాఎదిగి..

వేంద్ర డెల్టా పేపర్ మిల్లులో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన తిమోతి అనంతరం కొన్ని కారణాల వల్ల కార్మిక వృత్తిని విడిచి పెట్టారు. తిమోతిది పాస్టర్ కుటుంబం కావడంతో ఆ వైపు అడుగులు వేశారు. ఎంతోమంది ఫార్నర్స్ పాస్టర్స్ వారు బోధించే వాక్యోపదేశాలకు తెలుగు అనువాదకునిగా పనిచేశారు. హైదరాబాద్‌లోని ఆర్‌టిసి క్రాస్ రోడ్డు సమీపాన ఉన్న ఓ చర్చిలో కొన్నాళ్లపాటు ట్రాన్స్లేటర్‌గా పని చేశారు. అక్కడ నుంచి వివిధ ప్రాంతాల్లో పాస్టర్‌గా పనిచేశారు. సుమారు 25 ఏళ్ల నుంచి పాస్టర్ వృత్తిలో కొనసాగుతున్నారు. ఒకపక్క పాస్టర్ వృత్తి చేస్తూనే మరోపక్క ఎంతోమందికి సేవలందించడంలో తిమోతి ఎంతో కృషి చేశారు. తిమోతికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఒక కుమారుడు ఎయిర్‌పోర్టులో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా మరో కుమారుడు స్థానికంగా ఉన్న చర్చిలో సంగీతం వాయించడం జరుగుతుంది.

నివాళులర్పించిన సిపిఎం, సిఐటియు నేతలు

రాజమండ్రిలో మృతి చెందిన తిమోతి మృతదేహాన్ని స్వగ్రామమైన వేంద్రకు తరలించి స్థానిక చర్చిలో సందర్శన నిమిత్తం ఉంచారు. గ్రామస్తులతో పాటు ఎంతోమంది పాస్టర్లు, ప్రముఖులు, రాజకీయ నాయకులు తిమోతి మృదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అలాగే సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల నేతలు ఘన నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్, డెల్టా పేపర్ మిల్లు కార్మిక నేతలు భూపతిరాజు సుబ్బ తాతరాజు, వైయస్సాన్ మూర్తి తిమోతి మృదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడారు. మనసున్న మనిషి తిమోతి మృతి చెందడం బాధాకరమన్నారు. కార్మిక నేతగా, ప్రజా నాయకుడిగా ఆయన అందించిన సేవలు అమోఘమన్నారు. ముఖ్యంగా డెల్టా పేపర్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ఆయన అందించిన సేవలు ఎనలేనివని గుర్తు చేశారు. సుదీర్ఘకాలం పాటు సిఐటియు ఉపాధ్యక్షుడిగా తిమోతి పని చేస్తూనే సమస్యల పరిష్కారానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. అటువంటి గొప్పనేత మనమధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.



తిమోతి (ఫైల్‌ఫొటో)

తుప్పు పట్టిన పైపులు.. ఆపై లీకేజీలు

- మురుగు డ్రెయినేజీ వెంబడి పైపులైన్లు
- కలుషితమవుతున్న రక్షిత నీరు
- మరమ్మతు పనులు గాలికి
- ఎఇ కృష్ణమూర్తి వింత పోకడ!

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లా ముఖ్య అధికారులందరూ తిరిగే భీమవరం పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. అడిగే నాథుడు లేక కిందిస్థాయి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మురుగు డ్రెయిన్ల వెంబడి ఉన్న పైప్‌లైన్లు పగిలిపోవడంతో రక్షితనీరు ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కలుషిత నీరే కుళాయిల నుంచి ప్రజలకు సరఫరా అవుతోంది. దుర్వాసనతో కూడిన రంగుమారిన నీరు రావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ శ్యామల కార్యాలయానికే పరిమితం కావడంతో నీటి సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో ఎక్కడ చూసినా పైప్‌లైన్ల లీకేజీలు దర్శనం ఇస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు రక్షిత నీటిని అందించేందుకు మున్సిపల్ నిధులు పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నప్పటికీ పంపిణీ చేసే సమయంలో ఈ లీకేజీల వల్ల ఆ ఖర్చు వృథాగా మారిపోతోంది. ఈ నీరు తాగడం వల్ల అనేక రోగాలకు గురవుతున్నామని పట్టణ ప్రజలు చెబుతున్నారు. డ్రెయినేజీలో మురుగునీటితోపాటు, వాడకం, మలమూత్రాలు కూడా ఏకమవుతున్నాయని, ఈ నీటిని ప్రజలకు సరఫరా చేయడం ఎంతవరకూ న్యాయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరైతే మున్సిపల్ నీటి వల్ల అనారోగ్యాల బారిన పడి ఆస్పత్రి పాలవుతున్నారు. దీంతో ఈ నీటిని తాగి రోగాల బారిన పడే కంటే భారమైనా ఆర్‌ఒ వాటర్ ప్లాంట్ల నుంచి నీటిని కొనుగోలు చేయడమే మేలని అటువైపు మొగ్గు చూపుతున్నారు. పట్టణంలోని 39 వార్డుల్లో సుమారు లక్షకు పైగా ప్రజలు నివసిస్తున్నారు. వీరికి రక్షిత నీరు అందించాల్సిన అధికారులు కలుషిత నీరు అందిస్తున్నారు.

పట్టణంలోని నాచువారి సెంటర్లోని పిపిఎస్‌ఎం గర్ల్ హైస్కూల్ ప్రధాన గేటుకు ఆనుకుని ఉన్న డ్రెయినేజీ వెంబడి ఉన్న పైప్‌లైన్ లీకై పెద్ద ఎత్తున నీరు బయటకు వెళ్లడంతో అధికారి నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతోంది. పైగా డ్రెయినేజీ పక్కన ఉన్న పైప్‌లైన్‌లోకి నీరు వచ్చినప్పుడు బయటకెళ్లి నీరు నిలుపుదల చేసినప్పుడు డ్రెయినేజీలో నీరు పైపుల్లోకి వెళ్తోందని, దీంతో నీరు కలుషితమవుతోంది. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపడితే లీకేజీలను అరికట్టవచ్చని తెలిపారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప అధికారులు పట్టించుకోరనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎఇ కృష్ణమూర్తి, ప్లంబర్ రాజుకు ఎవరైనా సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోరని, అయితే ప్రయివేటు వ్యక్తులు లేక అపార్ట్‌మెంట్ల వద్ద నీటి సమస్య తలెత్తితే అక్కడికి మాత్రం వేణు వెంటనే స్పందిస్తారని అంటున్నారు. కాసుల కోసమే పనిచేస్తున్నారని, మున్సిపల్ పనులను ఎందుకు పట్టించుకోరని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పట్టణ ప్రజలకు అందించే రక్షిత నీటిని కలుషితం కాకుండా సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



పైపు తుప్పు పట్టడంతో పైపు నుండి లీకవుతున్న నీరు

రూ.4.47 కోట్లతో ఏటిగట్ల పటిష్టత

కలెక్టర్ నాగరాణి



ఏటిగట్టు పరిసర ప్రాంత ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలో బలహీనంగా ఉన్న గోదావరి ఏటిగట్లను పటిష్టపరిచేందుకు రూ.4.45 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు. బుధవారం మండలంలోని దొడ్డిపట్ల, అబ్బిరాజుపాలెం, గంగడపాలెం గ్రామాల్లో బలహీనంగా ఉన్న ఏటిగట్లను పటిష్టపరిచేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ నాగరాణి బుధవారం దొడ్డిపట్ల, అబ్బిరాజుపాలెం, గంగడపాలెం గ్రామాల్లో బలహీనంగా ఉన్న ఏటిగట్లను ఆకస్మికంగా సందర్శించి, స్థానికులతో మాట్లాడిన అనంతరం అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏటిగట్లు చాలా బలహీనంగా ఉన్నాయని, రానున్న అక్టోబర్, నవంబర్ నెలల్లో అల్పపీడనాల కారణంగా అధిక వర్షాలు కురిస్తే గోదావరికి వరద వచ్చే అవకాశం ఉందని, పరిస్థితులను ముందే చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. దొడ్డిపట్ల, వాకాలగరువు ప్రాంతంలో సుమారు 700 మీటర్ల పరిధిలో రూ.2.2 కోట్లు, అబ్బిరాజుపాలెం, గంగడపాలెం, లక్ష్మీపాలెం, యలమంచిలి ప్రాంతాల్లో 1800 మీటర్ల పరిధిలో రూ.4.47 కోట్లు వ్యయంతో ప్రతిపాదలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. త్వరలోనే నిధులు మంజూరవుతాయన్నారు. బలహీనంగా ఉన్న ఏటిగట్లను సుమారు రెండు మీటర్లు ఎత్తున పటిష్టపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ 2022లో వచ్చిన గోదావరి వరద గట్టుపై నాలుగు మీటర్లు ఎత్తున ప్రవహించిందని, గతంలో కొందరి స్వార్థం కోసం ఏటిగట్లను పొక్లెయిన్‌తో చదును చేయడం వల్ల ఏటిగట్లు మరింత బలహీనపడ్డాయని కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబరీష్, ధవళేశ్వరం ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాస్, ఇఇ శ్రీనివాస్, రాజోలు డిఒ శ్రీనివాస్, తహశీల్దార్ బాజీ సత్యనారాయణ, డిటి డేవిడ్ సన్, స్థానికులు సిహెచ్.రవిశంకర్, సర్పంచులు పాల్గొన్నారు.

చెత్త నిర్మూలనకు పటిష్ట చర్యలు : కలెక్టర్



చెత్త ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఆకస్మిక తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - పాలకొల్లు

చెత్త నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని, పట్టణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. బుధవారం ఆమె పాలకొల్లు పట్టణంలోని 12వ వార్డు యడ్లబజారులోని డంపింగ్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను ట్రీట్‌మెంట్ ప్లాంటు ద్వారా నిర్మూలిస్తున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. భూగర్భ జలాలు కలుషితం కావడంతోపాటు, ప్రజల ఆరోగ్యంపై చెత్త ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా చెత్తను త్వరితగతిన నిర్మూలించాలని అన్నారు. అనంతరం వచ్చిన మట్టిని ఖాళీ స్థలాలు మెరక చేసేందుకు వినియోగించాలన్నారు. పాలకొల్లు పట్టణంలో 25 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా నిర్మూలించేందుకు రూ.1.93 కోట్ల ప్రాజెక్టును ప్రభుత్వం ఏజెన్సీకి అప్పగించిందన్నారు. నగరంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా షాపు యాజమాన్యానికి, ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఇక్కడ చెత్త వేయరాదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. చెత్త సేకరణ సమయంలోనే తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరించాలన్నారు. కోళ్ల వ్యర్థాలు, కొబ్బరిబొండాలు తదితర వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాటిని భద్రపరిచి ప్రతిరోజూ చెత్త సేకరణ సమయంలో అందజేయాలని ప్రచారం చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ ఎం.అచ్యుతఅంబరీష్, మున్సిపల్ కమిషనర్ బి.విజయసారథి, తహశీల్దార్ యర్రంశెట్టి దుర్గాకిషోర్, డిఇ కె.రాజకుమార్, టిపిఒ కె.వీరబ్రహ్మాం, ఎఇలు ఎం.సాంబశివుడు, జి.సతీష్ పాల్గొన్నారు.

నిట్‌లో 453 మంది విద్యార్థుల ప్రవేశం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఎపి నిట్‌లోని బిటెక్ ప్రథమ సంవత్సరానికి గాను బుధవారానికి 453 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. మొత్తం 8 కోర్సులకు గాను 480 సీట్లు ఉండగా ఇటీవల జోసా నిర్వహించిన మొదటి రౌండ్లోనే అన్ని సీట్లకూ కేటాయింపులు పూర్తయ్యాయని నిట్ రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి తెలిపారు. సీటు అలాట్‌మెంట్ పొందిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకోవడంతో పాటు ఫీజులు చెల్లించి సీటు నిర్ధారించుకుని ఆయా కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారన్నారు. ఈ ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని జోసా, సిసాబ్ మరో రెండు రోజులు పొడిగించినట్లు తెలిపారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఈనెల 16న ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు అడ్మిషన్ల విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా, గందరగోళానికి గురికాకుండా విశేష సేవలందించిన ఆచార్యులు, సిబ్బందిని నిట్ రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి, సెంటర్ ఇన్‌ఛార్జి టి.కురుమయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సెంటర్ ఇన్‌ఛార్జులు తపస్ పరమానిక్, డాక్టర్ రాముడు మాచవరపు, ఆచార్యులు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ వి.సందీప్, సుదర్శన్ ధ్రువ, సురేంద్ర, డాక్టర్ అమరేంద్ర రెడ్డి, శరద్ ద్వివేది పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపైనా మువ్వన్నెల జెండా : కలెక్టర్



జాతీయ జెండాతో కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

దేశానికి స్వాతంత్రం వచ్చి 77 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపైనా మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం వివిధ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించడంలో అధికారులు కీలక భూమిక పోషించాలని ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర సమరయోధులను సత్కరించుకోవాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జాతీయ జెండాతో ఉన్న సెల్ఫీ ఫొటోలను, వీడియోలను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా https://hargartiranga.com అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుచే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8.45 గంటలకు ఆహ్వానితులందరూ హాజరవుతారన్నారు. అనంతరం జిల్లా ఎస్పి పరేడ్ బృందంచే 'జనరల్ సెల్యూట్' సమర్పణ ఉంటుందన్నారు. 8.50 గంటలకు కలెక్టర్ పరేడ్ బృందంచే 'జనరల్ సెల్యూట్' సమర్పణ నిర్వహిస్తారన్నారు. 8.58 గంటలకు మంత్రి రామానాయుడు విచ్చేసి ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని తెలిపారు. అనంతరం మంత్రికి పరేడ్ కమాండర్ చే 'రాష్ట్రీయ సెల్యూట్' సమర్పణ చేయనున్నారన్నారు. 9:05 గంటలకు మంత్రి పరేడ్ సందర్శన, 9.10 గంటలకు పరేడ్ బృందంచే 'మార్చ్ ఫాస్ట్', 9.15 గంటలకు మంత్రి ప్రసంగం ఉంటుందన్నారు. తదితర కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఫ్యాప్టో వినతి



డిప్యూటీ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నేతలు

ప్రజాశక్తి - భీమవరం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. ఏలూరులోని ఎపి జిఎల్ఐ డిప్యూటీ డైరెక్టర్ కె ఎన్ వి . ప్రసాద్ , శ్రీనివాసరావు, వరకుమార్‌ను ఫ్యాప్టో నేతలు బుధవారం కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. డిప్యూటీ డైరెక్టర్‌కు నేతలు సమస్యలను వివరించారు. లోన్స్ మెచ్యూరిటీ క్లెయిమ్స్ కొంతమందివి రెండు నెలలు గడిచినా మేకర్ సెక్షన్‌లోనే ఉన్నాయని, గతంలో లోన్ తీసుకున్న వారు పూర్తిగా చెల్లించినా నేటికీ డ్యూ చూపుతుందని తెలిపారు. ఎపిజిఎల్ఐ నామినీని మార్చుకునే అవకాశం కల్పించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్‌టియు నాయకులు పి.సాయివర్మ, జి.శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, ఎపిటిఎఫ్ నాయకులు ప్రకాశం పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పెనుమంత్ర: విద్యార్థుల దేశభక్తి పూరిత ప్రదర్శనలతో స్థానిక విజయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణం కళకళలాడింది. బుధవారం స్కూల్ ప్రాంగణంలో ముందస్తు 78వ భారత స్వాతంత్ర దినోత్స వేడుకలు వందలాది విద్యార్థుల మధ్య ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. దేశభక్తి పూరిత నృత్య ప్రదర్శనలు, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రసంగాలు ఎల్కెజి నుంచి టెన్త్ వరకు చదువుతున్న పలువురు విద్యార్థులు చేశారు. గురువారం వాతావరణం అనుకులించకపోతే చిన్నారుల ప్రదర్శనలకు అవాంతరం లేకుండా ఈ వేడుకలు ముందస్తుగా చేసినట్టు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ వేడుకల్లో స్కూల్ కార్యదర్శి, కరస్పాండెంట్ తేతలి సంజీవ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ టి.హెలెన్, ఉపాధ్యాయులు మొనా రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, బాల, రమ్య, సీతా మహాలక్ష్మి, పద్మ, మంగ, శాంతి, తేజ, శిరీష, యశస్విని, నాగేశ్వర రావు పాల్గొన్నారు.

ముస్తాబైన పాఠశాలలు

మొగల్తూరు : మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని బుధవారం రంగు రంగు జెండాలతో అలంకరించారు. మొగల్తూరులోని పాలపర్తివారి పేట గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాలలో ఉదయం ఎనిమిది గంటలకు మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని వైసిపి మొగల్తూరు గ్రామ అధ్యక్షులు కుక్కల కృష్ణమోహన్ తెలిపారు. ఆయా కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

పలుచోట్ల జాతీయజెండాతో ర్యాలీ

నరసాపురం : శ్రీవైఎన్ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని భారత మాతకు వందనాలు అర్పించి నినాదాలు చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి, రెండు ఆఫీసర్లు సిహెచ్.సోమేశ్వరి, ఎస్.యాకోబు, సారంగ పాణి, రెహానా బేగం పాల్గొన్నారు.

నరసాపురం: పట్టణంలోని శ్రీసూర్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం స్వాతంత్ర దినోత్సవ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నరసాపురం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేగొండి బాలాజీ, న్యాయవాదులు సిహెచ్.దానయ్య నాయుడు, వైడి.ఫణికర్, సిహెచ్.వెంకటేశ్వరరావు చేతులు మీదుగా ప్రారంభించారు. కళాశాల అకడమిక్ అడ్వైసర్ బోయి రామచంద్రరెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉండి: పాఠశాల స్థాయి నుంచి ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మన నాగబాబు అన్నారు. బుధవారం ఉండి శశి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుంచి మెయిన్ సెంటర్ వరకు 100 మీటర్ల జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు పోలుబోతు రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొల్లు : స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల సౌజన్యంతో విద్యార్థులు, అధ్యాపకులు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహారావు ప్రారంభించి ఎల్ఆర్ పేటలోని స్థానికులకు 150 జెండాలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దిరిశాల వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కె.రాంబాబు, టి.రాధా పాల్గొన్నారు.

భీమవరం టౌన్: హర్ ఘర్ తిరంగా, జై భారత్ అంటూ ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు దేశభక్తి స్ఫూర్తితో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాలతో కళాశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు, ఐటి డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ బిహెచ్‌విఎస్ రామకృష్ణంరాజు ఉన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన ఆటల పోటీలు

యలమంచిలి : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని చించినాడ గ్రామంలో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో స్కీం వర్కర్లు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, పొదుపు లక్ష్మీలు పెద్ద సంఖ్యలో హాజరై మ్యూజికల్ ఛైర్స్, రన్నింగ్ కబడ్డీ, స్లో సైక్లింగ్, ఆటల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారికి బహుమతులు అందించారు. సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీవర్ధిని, దేవ సుధాకర్, నాయకులు రజిని, పద్మశ్రీ, లక్ష్మి, కమల, సునీత పాల్గొన్నారు.

నరసాపురం రూరల్ ఎస్ఐగా వెంకట సురేష్

నరసాపురం: నరసాపురం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్‌గా టి.వెంకట సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. 2012 బ్యాచ్‌కు చెందిన ఈయన గతంలో రాజమండ్రి క్రైమ్, ద్వారకాతిరుమల, భీమవరం రూరల్, నల్లజర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేశారు. తాజా బదిలీల్లో నల్లజర్ల పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై నరసాపురం రూరల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఈయనను స్టేషన్ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన సర్పంచుల శిక్షణా తరగతులు

పెనుమంత్ర : నిరంతరం గ్రామాభివృద్ధికి పంచాయతీ సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపిడిఓ పి.పద్మజ కోరారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్‌లో జరిగిన మూడు రోజుల గ్రామ సర్పంచులు, కార్యదర్శుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇఓపిఆర్‌డి రామ్ ప్రసాద్, రీ సోర్స్‌పర్సన్స్ పి.రవితేజ, పి.పూర్ణ బాబ్జీ పాల్గొన్నారు.

ఉండి: సంపద తయారీ కేంద్రాలను అభివృద్ధి చేసి గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో చేపట్టడంలో గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.విక్టర్ అన్నారు. ఉండి మండల వెలుగు కార్యాలయంలో పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన పాల్గొని పలు సూచనలు జారీ చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు ఐందుకూరి శ్రీహరి నారాయణరాజు, ఎంపిడిఓ ఎస్.రవీంద్ర పాల్గొన్నారు.

ఆచంట: మండలంలో గత మూడు రోజుల నుంచి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు జరిగిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిసాయి. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ, ఎల్ఈడి బల్బుల వినియోగంపై గ్రామ సర్పంచులకు అవగాహన కల్పించడం. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం శిక్షణ అంశాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎంపిపి దిగమర్తి సూర్యకుమార్ అన్నారు. వైస్ ఎంపిపి ఎర్రగొప్పుల నాగరాజు, మండలంలోని 12 గ్రామ పంచాయతీల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వాహణపై ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తణుకు ఎంపిడిఓ కె.కిరణ్ కుమార్ సూచించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల శిక్షణ తరగతులు బుధవారం ముగిసాయి. ఇఒపిఆర్డి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు గారపాటి భాస్కర్, ఎస్.మాధవి తదితరులు పాల్గొన్నారు.

నారాయణచౌదరి సేవలు ఎనలేనివి : ఎంఎల్ఎ

తణుకు: తణుకు కన్స్యూమర్స్ సొసైటీ అధ్యక్షులుగా యలమర్తి నారాయణచౌదరి 38 సంవత్సరాలుగా తణుకు ప్రజలకు తలమానికంగా సేవలందించారని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం యలమర్తి నారాయణచౌదరి 104వ జయంతి సందర్భంగా ఎంఎల్ఎ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ పాల్గొన్నారు.

మూడో రోజు కొనసాగిన ఆందోళన

తాడేపల్లిగూడెం: మూడు నెలల జీతం బకాయిలు వెంటనే చెల్లించని పక్షంలో ఆసుపత్రి సమ్మెకు దిగుతామని ఏఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు హెచ్చరించారు. తమ జీతం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సాగిస్తున్న ఆందోళన బుధవారం మూడో రోజుకు చేరింది. ఏఐటియుసి ఏరియా కమిటీ కార్యదర్శి కె.శ్రీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పొత్తూరి రామరాజుకు పితృవియోగం

నరసాపురం: టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు(రామరాజు) తండ్రి నరసింహరాజు (94) బుధవారం ఉదయం మృతి చెందారు. నరసింహరాజుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. యలమంచిలి ఏనుగువానిలంక పోలవరపులంకలో నరసింహరాజు అంత్యక్రియలను మధ్యాహ్నం నిర్వహించారు. రామరాజును ఉదయం నుంచి పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించి నివాళులు అర్పించారు.

చౌకడిపో తనిఖీ

మొగల్తూరు: మొగల్తూరులోని 9వ నెంబర్ చౌకడిపో దుకాణాన్ని రెవెన్యూ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. డిస్ ప్లే బోర్డు లేకపోవడంతో దీనిని సరిచేశారు. ఈ తనిఖీలలో డిప్యూటీ తహశీల్దార్ నరేష్ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం.నిరంజన్, వీఆర్ఓ డేవిడ్ ఉన్నారు.

ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి : హెచ్ఎం

ప్రజాశక్తి - పాలకొల్లు



దాత అయ్యప్ప నాయుడును సత్కరిస్తున్న హెచ్ఎం

మదర్ థెరిస్సా ఆశయాలకు అనుగుణంగా సేవాభావాన్ని చాటుకుంటున్న ప్రముఖ దాత, పారిశ్రామికవేత్త కామిశెట్టి అయ్యప్ప నాయుడును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పాలకొల్లు జివిఎస్ విఆర్ఎం మున్సిపల్ పాఠశాల హెచ్ఎం రాయపూడి భవాని ప్రసాద్ అన్నారు. బుధవారం మున్సిపల్ పాఠశాలలో రాయపూడి అధ్యక్షతన ఆజాద్‌కి అమృత మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ పాఠశాలకు విద్యా అవసరాల నిమిత్తం అడిగిన వెంటనే సహాయం అందిస్తున్న కామిశెట్టిను పిఎంసి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిల్లో ప్రతిఒక్కరూ సేవాభావంతో పాటు, దేశభక్తిని చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నప్పటి నుంచి దేశభక్తిని పెంపొందించుకోవాలని, ఇతరులకు సహాయపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా విని చదువుకోవాలని, అభివృద్ధి పథంలో నడవాలని, పెద్దలను గౌరవించాలని విద్యార్థులకు హితబోధ చేశారు. ఎప్పటిలానే పాఠశాలకు ఎలాంటి అవసరం వచ్చినా తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అఖండ భారత్ సంకల్ప దివాస్ కార్యక్రమంలో భాగంగా భరతమాత చిత్రంతో కూడిన చిత్రపటాన్ని అయ్యప్ప నాయుడుకు బహూకరించారు.

బిఎల్ఒ, పెన్షన్ పంపిణీ బాధ్యతల నుంచి తప్పించండి : సిఐటియు

ఆకివీడు: రాష్ట్రంలో ఎక్కడా లేని బిఎల్ఒ బాధ్యతలు ఆకివీడు అంగన్వాడీలకు మాత్రమే అప్పగించడం ఎంత మాత్రం సరైంది కాదని, వెంటనే ఆ బాధ్యత నుంచి వారిని విముక్తి చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. ఇవే అదనపు బాధ్యతలు కాగా ఇటీవల పింఛన్ల పంపిణీ కార్యక్రమం అదనంగా అప్పగించారని ఆయన అన్నారు. ఈ రెండు బాధ్యతల నుంచి అంగన్వాడీలను వెంటనే విముక్తి చేయాలని ఆయన తహశీల్దార్‌ను కోరారు. ఈమేరకు స్థానిక ఎంఆర్ఒ కార్యాలయం వద్ద అంగన్వాడీలు, సిఐటియు నాయకులు కొద్దిసేపు నిరసన నినాదాలు చేసి, అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం చేశారు. సిఐటియు మండల అధ్యక్షులు పెంకి అప్పారావు, ఏరానీ దేవి, ఆదిలక్ష్మి, కస్తూరి, సిహెచ్.రామలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడదాం

ఎంఎల్ఎ బొలిశెట్టి పిలుపు

తాడేపల్లిగూడెం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేద్దామని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం పెంటపాడు మండలం బి.కొండేపాడు, కోరుమిల్లి, రామచంద్రపురం గ్రామాల్లో రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సుమారు రూ.60 లక్షలతో నిర్మితమవుతున్న మూడు రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ, పుల్లా బాబి, దాసరి అప్పన్న పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు : కలెక్టర్

భీమవరం : తాడేపల్లిగూడెం నీట్ కళాశాలలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కు తెలిపారు. బుధవారం అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన చర్యలపై సంబంధిత జిల్లా కలెక్టర్లుతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ జె.ఉదయ భాస్కర రావు, విద్యుత్తు శాఖ ఎస్ఇ పి.సాల్మన్ రాజు, ఇఇలు ఫీర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన

నరసాపురం: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం శ్రీసూర్య కళాశాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల నిర్వాహకులు ఘంటసాల బ్రహ్మాజీ అధ్యక్షత వహించగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో విద్యకే ప్రాముఖ్యత ఇవ్వాలి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. న్యాయవాదులు దానయ్య నాయుడు, వైడి.ఫణికర్ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతోనే ఉన్నత శిఖరాలు

భీమవరం టౌన్: ఇంజనీరింగ్ విద్యార్థులు మానసిక వికాసం, సంపూర్ణ ఆరోగ్యంతోనే చదువులో బాగా రాణించగలరని ఐఇఇఇ విశాఖపట్నం విభాగం వైస్ చైర్మన్ కెవి.శ్రీరామ్ పేర్కొన్నారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వేదిక్ విజన్ పేరిట 'క్రీడలు సంపూర్ణ ఆరోగ్యం–మానసిక వికాసం' అనే అంశంపై 24 గంటల పాటు నిర్వహించే హేకథాన్ పోటీలకు బుధవారం ఉదయం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివరించారు. ట్రిపుల్ ఇఇ విశాఖ బే సెక్షన్ కంప్యూటర్ సొసైటీ చాప్టర్ చైర్మన్ డాక్టర్ పి.శివకుమార్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ పి.సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు గ్రామ కాపురస్తులు, పాలకొల్లు పల్లపువీధిలో డో.నెం. 17-2-15లో నివసిస్తున్న **వింజుమూరి రామకృష్ణ, S/o. late వెంకటరత్నం** అను నేను ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది.

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పాలకొల్లు సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం **దస్తావేజు నెం. 207/1980** రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్-రిజిస్ట్రారులో చేరిన పాలకొల్లు మున్సిపల్ ఏరియాలోని ప్రస్తుత 5వ వార్డులోని బ్రాడీపేట, 4వ వీధి, రామాలయంకు తూర్పు వైపున ఉన్నటువంటి మున్సిపల్ అసిస్మెంట్ నెం. 2106రు దాఖలా స్థలంకు హద్దులు, కొలతలు వివరం.

తూర్పు: జొన్నాడ కనకం గారి తాలూకు డాబా వాటా - అ. 60-2లు. **దక్షిణం:** జొన్నాడ అప్పారావు వగైరాల స్థలం - అ. 15-0లు. **పడమర:** పి.డబ్ల్యూ.డి. వారి ఖాళీ స్థలం, రామాలయం - అ. 60-2లు. **ఉత్తరం:** రాజ వీధి - అ. 14-05లు.

యీ హద్దుల మధ్య చ॥గ॥ *100.272* ల్కు చ॥మీ॥ *83-83* ర్లు స్థలము, ఆర్.సి.సి. డాబా ఇల్లు నాకు మాత్రమే దాఖలు పడి ఉన్నది. దీనిపై ఎవరు ఎటువంటి హక్కుదారులు అని గాని, వారసులు అని గాని, అమ్మకాలు, కొనుగోలు జరిగిన ఎడల అవి చెల్లనేరవు. అవి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొందును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వింజుమూరి రామకృష్ణ
ప॥గో॥జిల్లా



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న చిన్నా

నష్టపోయిన ప్రతి రైతుకూ అండగా ఉంటాం

జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ

ప్రజాశక్తి - నరసాపురం

నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ(చిన్నా) అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతు విత్తనాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, సర్పంచి తిరుమాని వెంకట రాజు, ఎంపిటిసి శీలం హరికృష్ణ, మల్లిపూడి చినబాబు, కర్ణ నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరగాలి

తహశీల్దార్ నందూరి

ఆకివీడు: పోటీతత్వం విద్యార్థులలో అభివృద్ధికి మార్గంగా నిలుస్తుందని, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలుగు తీసేందుకు ఆరోగ్యకరమైన పోటీ విధానం ఉపయోగపడుతుందని తహశీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భీమవరంకు చెందిన అమర్ ఆర్ట్స్ అకాడమీ, స్థానిక హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్‌లు, స్థానిక పాఠశాలలు విజ్ఞాన్ హై స్కూల్, ఆదిత్య హై స్కూల్, జెడ్‌పి బాలికల హైస్కూల్, జెడ్‌పి బాయ్స్ హైస్కూల్, తదితర పాఠశాలల విద్యార్థులకు పలు అంశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించాయి. స్థానిక మాదివాడలోని మల్లేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఈ పోటీలు బుధవారం జరిపారు. రెండు విభాగాలుగా జరిపిన ఈ పోటీలలో ఆరు, ఏడు తరగతులకు చెందిన విద్యార్థులను జూనియర్స్‌గా నిర్ణయించి 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై వారికి పోటీలు జరిపారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'స్వాతంత్ర పోరాట ఘట్టాలు, దేశ నాయకులు' అనే అంశాలపై పోటీ జరిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఫరూక్, స్థానిక రీడర్స్ ఫోరం అధ్యక్షులు, ఇంజనీర్ దాసరి సత్యనారాయణ, అమర్ అకాడమీ అధినేత అమరమిత్ర, సన్నిధి రామ వెంకన్న బాబు, గవర లక్ష్మి, అకాడమీ ఫౌండేషన్ల సభ్యులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన ఏడుగురు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

గవర్నర్ విందుకు పారిశుధ్య కార్మికుడు

నరసాపురం : స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా గవర్నర్ రాజ్‌భవన్‌లో నిర్వహించే విందుకు నరసాపురం పట్టణానికి చెందిన పారిశుధ్య కార్మికుడు ఎంపికయ్యారు. ఈయన 12, 13 వార్డుల్లో పారిశుధ్య కార్మికుడిగా సేవలు అందిస్తున్నారు. వివిధ విభాగాల్లో సేవలు అందజేస్తున్న పలు వర్గాలకు చెందిన వ్యక్తులకు గవర్నర్ స్వాతంత్ర దినోత్సవం రోజున గవర్నర్ ఎట్ హోమ్ కార్యక్రమంలో భాగంగా విందు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామినాయుడు, ఆయన సహచర పారిశుధ్య కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్వాతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం : ఆర్‌డిఒ

భీమవరం : 78వ స్వాతంత్ర వేడుకలకు భీమవరం కలెక్టరేట్ ప్యారేట్ ప్రాంగణం ముస్తాబైంది. వేడుకల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. పేరెడ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను భీమవరం ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబారిస్ పరిశీలించారు. ఏర్పాట్లలో భాగంగా ప్రధాన వేదిక, ప్రముఖులు, పాత్రికేయులు కోసం ఏర్పాటు చేసిన కుడి, ఎడమలు వేదికలు, స్టాల్స్, వివిధ శాఖలు ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు శకటాలను పరిశీలించారు. వీరి వెంట తహశీల్దారు రావి రాంబాబు, వివిధ శాఖలు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No.6/2023

Between:
Petitioner :
Emana Ramanjaneyulu, S/o.Tataiah, R/o.Kanuru Village, Machilipatnam Mandal, Krishna District.
And
Respondents:
1.Parasa Mulaswamy, S/o.Peddiraju, R/o.D.No.1-4, Parasavari Meraka, Turputallu Village, Narsapuram Mandal, West Godavari District.,
2.Parasa Nagaraju, S/o.Peddiraju, R/o.D.No. 1-4, Parasavari Meraka, Turputallu Village, Narsapuram Mandal, West Godavari District.,
3.Parasa Durga Devi, W/o.(Late) Durga Prasad, R/o.D.No.1-4, Parasavari Meraka, Turputallu Village, Narsapuram Mandal, West Godavari District.,
4.Bellamkonda Subbalakshmi, W/o.Nageswara Rao, R/o.D.No.4-143, Kummara purugupalem(South), Mogaltur Mandal, West Godavari District.,
5.The Official Receiver, West Godavari District., Eluru.

ఈ నెంబరు Insolvency Petition లో IP.No.6/2023 రులో సదరు పై 1 నుండి 5 రెస్పాండెంట్లుకు పై శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ది.23.8.2024 సం.రం తేది ఉదయం 10.00 లకు మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో హాజరు కావలసినదిగా పై 1 నుండి 5 రెస్పాండెంట్లకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

బొలిశెట్టి నవీన్‌కుమార్
అడ్వకేట్, నరసాపురం.
తేది. 13-8-2024 సెల్: 8179705000

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.137/2023 in O.S.237/15

Between:
Dokala Malleswari ...పిటిషనరు/4వ ప్రతివాది
Vs
Dungala Venkata Durga & Others ...Respondents

పై నంబరు పిటిషను పిటీషనరు / 7వ ప్రతివాది తనను 2వ వాదిగా Transpose చెయ్యమని దాఖలు చెయ్యగా, 1వ రెస్పాండెంటు/వాది గారు యొక్క ప్లీడరు గారు మీరు రానందున no instructions చెప్పినందున, శ్రీకోర్టు వారు 1వ రెస్పాండెంటు అయిన దుంగల వెంకట దుర్గ, W/o.సత్యనారాయణ బస్టాండు దగ్గర, నూజివీడు, కృష్ణాజిల్లా గార్కి నోటీసులు పంపగా, తీసుకొనకుండా కాలయాపన చేయుచుండగా, శ్రీకోర్టు వారు సదరు 1వ రెస్పాండెంటు కు Substituted Service ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు యిచ్చినారు. కావున మీరు ది.23.8.2024న పైకోర్టులో ఉదయం 10.30 గం॥లకు ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని వచ్చి మీ అభ్యంతరములు తెలుపగలరు. లేనియడల మీ పరోక్షమున తీర్పు గావింతురన యందుమూలముగా తెలియ చేయడమైనది.

చిత్తగించవలెను
తాడేపల్లిగూడెం **వి.వి.సత్యనారాయణమూర్తి**
తేది. 14-8-2024 పిటీషనరు తరపు న్యాయవాది

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు మండలం, పెనుమడం, అల్లంగుంట డోర్‌నెం. 8-76కి చెందిన గెద్దాడ నర్సింహరావు, S/o.సాయిబాబు అను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం.U8595043. మా ఇంటి వద్ద నుండి పాలకొల్లు బస్‌స్టాండ్ సమీపంలో గల జిరాక్స్ సెంటర్‌కి పాస్‌పోర్టు జిరాక్స్ తీయించునిమిత్తం నా మోటారు సైకిల్‌పై వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

గెద్దాడ నర్సింహరావు, S/o.సాయిబాబు,
అల్లంగుంట, పెనుమడం, పోడూరు మండలం,
ప.గో.జిల్లా. సెల్: 9949747256

డాక్యుమెంట్ పోయినవి

మా తాత గారి ద్వారా సంక్రమించిన సిరాస్తి దస్తావేజులు పడి పోయినవి. దస్తావేజు నెంబరు : 944/1966 మరియు విల్ డాక్యుమెంట్ 67/1994 గల దస్తావేజులు ది.4-08-2024 ఇంటి నుండి జిరాక్స్ సెంటర్ కు వెళుతుండగా పడిపోయినవి ఈ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఆదిమూలం దీపిక సూర్య శ్రీ,
ఆదిమూలం వెంకట కోటేశ్వరరావు
హౌస్ నెంబర్ : **6 -129**
చాట్రాది వారి వీధి , పెనుగొండ మండలం
పెనుగొండ , ప.గో.జిల్లా. పిన్ : **534320**
సెల్ : **8008485486**

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.129/2023

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
తోలేటి భవాని అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు
సమన్స్ టు:
D1 : తోలేటి భవాని, W/o.పాండురంగారావు, డో.నెం.2-79, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : తోలేటి పాండురంగారావు, S/o.నర్సింహరావు, 4-118, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది. 14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.115/2023

Rudra Techno Feeds Rep by its Managing Partner R.Sridhar Varma ...Plaintiff
And
1.Katakam Rama Kumar
2.Sri Rama Traders
Rep by its Proprietor, Katakam Rama Kumar ...Defendants
1వ ప్రతివాది : కటకం రామకుమార్, S/o.నాగరాజు, D.No.3-9(1), Siram vari Meraka, Turpu Tallu Post, Narasapuram Mandal, W.G.District - 534 280.
2వ ప్రతివాది : Sri Rama Traders, Rep by its Proprietor Katakam Rama Kumar, D.No.6-204/1, Indukuri Nagaraju Complex, Main Road, Vempa Village, Bhimavaram Mandal, W.G.District - 534 207.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన 1.కటకం రామకుమార్ మరియు 2.శ్రీరామ ట్రేడర్స్ వారు శ్రీయుత శ్రీకోర్టు వారి ద్వారాను, మరియు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారాను సమన్లు పంపిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నారు. అని దానిపై శ్రీయుత శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం **ది.12-09-2024** తేదికి వాయిదా అయ్యివున్నది. కావున ప్రతివాదులు అయిన 1.కటకం రామకుమార్, 2.శ్రీరామ ట్రేడర్స్ వారు **ది.12-09-2024** తేదీన ఉదయం గం.10.30 ని॥లకు తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత శ్రీకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు ప్రతివాదులైన 1.కటకం రామకుమార్, 2.శ్రీరామ ట్రేడర్స్ వారు పరోక్షమున తీర్మానించ బడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి శివాజీరాజు
వాది తరపు న్యాయవాది
భీమవరం భీమవరం, ప.గో.జిల్లా.
తేది. 14-8-2024 సెల్:9440221139

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.295/2023

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
కట్టా రామలక్ష్మి అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు
సమన్స్ టు:
D1 : కట్టా రామలక్ష్మి, W/o.వెంకట నారాయణ, డో.నెం.2-13, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : తొంటా శ్రీనివాసరావు, S/o.రామారావు, 2-145, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది. 14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.329/2023

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
వెలగన నాగేశ్వరరావు అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు
సమన్స్ టు:
D1 : వెలగన నాగేశ్వరరావు, S/o.సత్యనారాయణ, డో.నెం.2-85, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : వేముల వెంకటరత్నం గాంధి, S/o.మోహనరావు, 4-118, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది. 14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.313/2022

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
తోలేటి సత్యకుమారి అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు
సమన్స్ టు:
D1 : తోలేటి సత్యకుమారి, W/o.రామమూర్తి, ఇలపకుర్రు, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : మారిశెట్టి వీరాస్వామి , 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది. 14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.58/2020

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
వేముల శ్రీనివాస్ అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు
సమన్స్ టు:
D2 : తొంటా శ్రీనివాసరావు, S/o.రామారావు, డో.నెం.4-105, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది. 14.8.24 ఫోన్:08814-274628.